విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 9, ఆగస్టు 2024 | 8 పేజీలు

ఎంవి రమణ మృతికి సిపిఐ కడప జిల్లా సమితి నివాళి

విశాలాంధ్ర-కడప రూరల్ : అనంతపురం సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ భౌతిక కాకాయానికి గురువారం అనంతపురంలో కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఎంవి సుబ్బారెడ్డి, మనోహర్ బాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద నుండి మెడికల్ కళాశాల వరకు జరిగిన అంతిమయాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంవి రమణ విద్యార్థి దశలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో సాగిన ఉద్యమానికి కన్వీనర్ గాను పని చేశారన్నారు. కళ్యాణదుర్గం ఏరియా పార్టీ కార్యదర్శిగా, అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి మహిళా రైతు విద్యార్థి యువజన శ్రామిక మహిళ రైతు సమస్యలపై అవిశ్రాంతంగా -2లో

పని చేసినా పస్తులే

ఉపాధి కూలీల ఆవేదన...

విశాలాంధ్ర-రాయచోటి : వలసలు నివారించి ఉన్న ప్రాంతంలోనే పనులు చూపి కూలీల ఆర్థిక కష్టాలు తీర్చేందుకు రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అన్నమయ్య జిల్లాలో అభాస పాలవుతుంది. కూలీలకు దినసరి వేతనాలు ఇవ్వకుండా జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పనులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. అయితే వారికి వారం వారం కాదు కదా నెలకు కూడా కూలీ చెల్లించడం లేదు. దీంతో పనులు చేసిన వారు కూలీ ఎప్పుడు జమ అవుతుందో తెలియక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక జాబు కార్డులు ఉన్నవారు ఉపాధి పని ఎప్పుడు వస్తుందో తెలియక ఇతర పనులకు వెళ్లలేక అల్లాడిపోతున్నారు. ఉపాధి కూలీలకు వేతనాలు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయో సమాధానం చెప్పే వారే లేకుండా పోయారు. కూలీలు మాత్రం కూలీ డబ్బు ఎప్పుడు జామ చేస్తారో తెలియక నిత్యం పాసుపుస్తకాలు చేత పట్టుకొని బ్యాంకులు పోస్ట్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పుడూ చూసినా ఖాతాలు ఖాళీగా ఉండడంతో కూలీలు నిరాశకు లోనవుతున్నారు. ప్రతివారం క్షేత్రస్థాయి సిబ్బంది ఉపాధి కూలీల వేతన బిల్లులను మండల కార్యాలయానికి పంపిస్తారు. వాటిని అక్కడ సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు, ఇలా నమోదు చేసిన రెండు రోజులకు కూలీలకు చెందిన ఖాతాల్లో వారు చేసిన పనులకు సంబంధించిన నగదు జమ చేస్తుంటారు. బిల్లుల నమోదు వరకు సక్రమంగా జరుగుతున్న ఆ తర్వాత నగదు జమ ప్రక్రియ మాత్రం జరగడం లేదు. మూడు నెలలకు పైగా వేతనాలు రావడం లేదని ఉపాధి కూలీలు వాపోతున్నారు. కష్టపడి చేసిన పనికి కూలీ సకాలంలో రాకపోతుండడంతో వారు తీవ్ర ఆవేధన చెందుతున్నారు. ప్రతి వ్యక్తికి 100 రోజులు పని దినాలు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతున్నది. చేసిన పనికి వెంటనే కూలి రాకపోవడంతో ఈ పనులపై కూలీలు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఉపాధి పథకం లక్ష్యాలు నెరవేరడం లేదు. కేంద్ర ప్రభుత్వం కార్మికుడికి సగటు వేతనం రూ 272గా నిర్ణయించింది. అయితే ఉపాధి పనులు చేస్తున్న కార్మికులకు సగటు వేతనం లభించడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా తమకు సగటు వేతన అమలు చేయాలని కూలీలు కోరుతున్నారు. పనులకు సంబంధించిన సామాగ్రి బిల్లుల బకాయి కూడా పేరుకుపోయినట్లు సమాచారం.

జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆకాంక్ష జిల్లాల ఆశయాలకు అనుగుణంగా... అధికారులు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీ నుండి నీతి అయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రమ్మాణ్యం ఆకాంక్ష జిల్లాల ఆశయసాధనలో భాగంగా జిల్లాలో కార్యాచరణ, ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.. 2018లో "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరంకు ఒకసారి.. 6 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో.. ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ - నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం.. సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అన్ని శాఖల పరిధిలో కొరత ఉన్న సౌకర్యాలు, సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటీవ్‌గా ఆలోచించాలన్నారు. అందుకు సంబందించి రోజువారీ డేటా ఎంట్రీలో -2లో

ప్రజల హృదయాల్లో నిలిచిన నేత వివేకా: డాక్టర్ సునీతారెడ్డి

విశాలాంధ్ర-లింగాల: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి ప్రజల హృదయాలల్లో చిరస్థాయిగా నిలిచిననేతని ఆయన కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అన్నారు. లింగాల మండలం బోనాల గ్రామం ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంటు, అలాగే వైఎస్ వివేకా విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం వైఎస్ వివేకానందరెడ్డి అహర్నిశలు కృషి చేశారన్నారు. అలాగే వివేకాందరెడ్డిపైన కూడా ప్రజలకు అపారమైన ప్రేమాభిమానాలు ఉన్నాయన్నా రు. పారిశ్రామి వేత్త నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి మాట్లా డుతూ పులివెందుల నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం వివేకా నందరెడ్డి నిత్యం పరితపించేవారన్నారు. ఆయన 73వ జయంతి సందర్భంగా బోనాల గ్రామంలో ప్రజల మధ్య వివేకా విగ్రహాన్ని, మంచినీటి ప్లాంటును ప్రారంభించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వివేకా అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోనాల బాబు, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరి అరెస్టు

విశాలాంధ్ర- సుండుపల్లె: సానిపాయ అటవీ ప్రాంతంలో 18ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు, ఒక తమిళ స్మగ్లర్ ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఎస్ఐ వై విశ్వనాథ్ గురువారం సానిపాయ బేస్ క్యాంపు నుంచి కూంబింగ్ కు వెళ్లారు. వీరు గుర్రపుబాట వైపు ఉన్న వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. రాజంపేట వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో మాదిరెడ్డిగారిపల్లి సమీపంలో కొంతమంది వ్యక్తులు దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, టాస్క్ ఫోర్స్ పోలీసులను గమనించి దుంగలను పడేసి చెట్ల పొదల మధ్య పారిపోయారు. అయితే ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడు, తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకాకు చెందిన దొరైస్వామి (47)గా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడిఉన్న 18ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తితో పాటు దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ జీ. శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళలు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తారు. ఈ క్రమంలో పండుగ రోజున మహిళలు ఉపవాస దీక్ష పాటించారు. ఆయా గ్రామాల పరిధిలోని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగుల చవితి పర్వ దినానికి ఎంతో విశిష్టత ఉంది. ప్రకృతి మనుగడకు జీవనాధారమైన రాయి, రప్ప,చెట్టు, పుట్ట, నది, పర్వతం వంటి వాటిని మన పూర్వీ కులు దైవ స్వరూపంగా భావించారు, నాగుల చవితి సమయంలో నాగపామును నాగరాజా నాగదేవతగా చేస్తారు. ఇలా పూజలు చేయడం వల్ల సకల దోషాలు తొలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ నాగుల చవితి వేడుకలు రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా శ్రావణమాసం చతుర్థి నాడు జరుపుకుంటారు. క్రమంలో వాసం ఉండిన మహిళలు శుక్రవారం పుట్టకు మరోసారి పూజలు చేసి ఉపవాస దీక్షలు విరమించనున్నారు.

దోమకాటు .. ఆరోగ్యానికి చేటు

విశాలాంధ్ర- పులివెందుల: దోమకాటు ఆరోగ్యానికి చేటని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య వెల్లడించారు. మండల పరిధి లోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోట్నూతలపల్లి లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలో అబెట్ తో పిచికారి చేశారు. అనంతరం సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయ న్నారు. లార్వా నిర్మూలనకు డ్రైడే- డ్రైడేని పాటించాలన్నారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాల ను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్ జగదీష్. యం.ఎల్.హెచ్.పి. శైలజా,ఆరోగ్య కార్యకర్తలు శీబారాణి,రమాదేవి, రాజాబీ పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతి గృహాలను సందర్శించిన ఆర్డీవో

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీ లోని నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే అనాథ వృద్ధులకు గురువారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం డ్రైవర్ జూటూరు సుదర్శన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఆశ్రమంలోని అనాథ వృద్ధులందరికీ రుచికరమైన భోజనం, పండ్లు, స్వీట్లు వితరణ కార్యక్రమాన్ని ఆర్డీఓ చంద్రమోహన్ చేతుల మీదుగా పలువురు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథ వృద్ధులను ప్రేమ ఆప్యాయతగా పలకరిస్తూ వారి బాగోగుల గురించి వారు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనాథ వృద్ధుల వారి బాగోగులు చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ సేవలను వారు అభినందించారు, అనాథ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమ ఆప్యాయత చూపుతూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు, వీరి వెంట ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

ఎంవి రమణ మృతికి సిపిఐ కడప జిల్లా సమితి నివాళి

(మొదటి పేజీ తరువాయి) పోరాటాలు నిర్వహించా రన్నారు. ముఖ్యంగా కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని సాగిన పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. ఎంవి రమణకు కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలైన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి, ఎన్.శివరామిరెడ్డి, జె వెంకట్రామిరెడ్డిలతో ఎంతో అవినాభావ సంబంధం ఉన్నదన్నారు. కమ్యూనిస్టు విలువలకు, నిస్వార్థం నిరాడంబరత, నిబద్ధత నిబద్ధత, అంకితభావం నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు గెలిచిన ఆదర్శమూర్తి అన్నారు. తన మరణానంతరం కూడా పార్థివ దేహం పదిమందికి ఉపయోగపడాలన్న సంకల్పంతో మెడికల్ కళాశాలకు దేహాన్ని దానం చేసి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట

పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తిని కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర - రాజంపేట: ప్రభుత్వానికి, ప్రజల కు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజును అన్నమయ్య జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ కోరారు. గురువారం అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజును వారి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలవాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువు తున్న జర్నలి స్టుల పిల్లలకు వంద శాతం రాయితీ కల్పిం చేందుకు కృషి చేయాలన్నా రు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణ్, జాయింట్ కార్యదర్శి మందా శివయ్య, సహాయ కార్యదర్శి కొత్తపల్లి గణేష్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి తుపాకుల సురేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓబులేసు, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, వెంకటసుబ్బయ్య, కార్తీక్, నరసింహులు పాల్గొన్నారు.

పశువుల గర్భ నిరోధకంపై ఉచిత శిబిరం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని కె బస్సాపురం గ్రామంలో రాష్ట్రీయం గోకు ల మిషన్ ద్వారా పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని గర్భ కోశనిరోధక వ్యాధిపై పశువులకు యాజమా న్యాలకు అవగాహన కార్యక్రమాన్ని పశువుల వ్యాధి నిరోధక లక్షణాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే మండల పరిధిలోని కే బసాపురం గ్రామంలో పశువులకు ఉచిత వైద్యం కార్యక్రమాన్ని చేపట్టి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు రమేష్, మాట్లాడుతూ లింగ వీర్యం పై టీకాలతోదూడల ఎక్కువ శాతం దూడలు తక్కువ శాతంతో దున్నపోతు దూడలు పుట్టే అవకాశం ఉందని ఒక టీకా ధర 18 వందల రూపాయలు, సబ్సిడీ శాతంతో పశువుల రైతు చెల్లించే 4 80, రూపాయలు రెండు టీకాలు, పశువుగర్భం ధరిస్తుంది. అట్లా ధరించని పక్షంలో డబ్బులు వెనక్కి చెల్లించే అవకాశం ఉందని లింగం వీర్యంపై అవగాహనను కల్పించి లింగ వీర్యంపై పళ్ళు సూచనలను పశువుల యాజమాన్యంలకు తెలియజేశారు. నట్టల నివారణ దూళ్లకు కొన్ని మందులు వేయడం జరిగిందని పశువులకు వైద్య పరీక్షలు చేయడం కూడా జరిగిందన్నారు పశువులకు గర్భం ధరించే విధంగా అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. మూగజీవాలకు వైద్య పరీక్షల ను చేయించి తగిన ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని ఈనెల 20వ తేదీ నుండి ప్రతి గ్రామంలో గడ్డలు నివారణ టీకాలను మందులను గ్రామాలకు వెళ్లి మూగజీవాలకు మందులు వేయడం జరుగు తుందన్నారు. పశువులకు పాడిపశువులకు ఆహారం పై కొన్ని అవగాహ నను పశువుల యాజమాన్యాలకు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో బి మఠం మండల పశువుసంవర్ధ శాఖ సహాయ సంచాలకులు, వెంకటసుబ్బయ్య, పశు వైద్యాధికారులు లక్ష్మీ నరస య్య, నిత్యానంద, సాంబ శివరెడ్డి, సచివాలయ పశువుల సంచాలకుల సహాయకులు గోపాలమిత్రులు పశువుల యాజమాన్యాలు రైతులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట ఎస్ఐగా శివప్రసాద్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట ఎస్ఐగా శివప్రసాద్ ను నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న మధుసూదన్‌రావును లింగాల కు బదిలీ అయ్యారు. ఎస్ఐ శివప్రసాద్ ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్ నుంచి ఒంటిమిట్ట పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు.త్వరలో ఒంటిమిట్ట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టనున్నారు.

పత్తి, కంది పంటల పరిశీలన

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దన పాడు గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తి, కంది పంటలను గురువారం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసిం హారెడ్డి పరిశీలించారు. ఆయా పంటలకు సంబంధించి రైతులకు ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఏడీ నరసింహారెడ్డి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండల తహశీల్దార్ విజయకుమారికి ఘన సన్మానం లభించింది. ఇటీవల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన విజయకుమారిని గురువారం బిజెపి సీనియర్ నాయకులు నేషనల్ కౌన్సిల్ నంబర్ కే రామచంద్రారెడ్డి బిజెపి చక్రాయపేట మండల కమిటీ బిజెపి అధ్యక్షుడు ఎం రాజారెడ్డి జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ సోము దశరథ రాయల్ బీజేవైఎం మండల కన్వీనర్ ఎం మాధవరెడ్డిలు దుశ్శాలువతో సత్కరించారు. ప్రజా సమస్య పరిష్కారంలో ఎన్డీఏ కూటమి తరుపున మీకు సహకారం అందించగలమని వారు తెలిపారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు వినతిపత్రాలను అందజేశారు. వినతిపత్రాలు సమర్పించిన వారిలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో న్యాయం జరగని వారు ఉన్నారు. రేషన్ కార్డుల మంజూరు కోసం, విద్య, వైద్య, ఉద్యోగ సహాయం తదితర అంశాలపై అర్జీలు ఇచ్చారు. ప్రజా సమస్యలపై బిటెక్ రవి స్పందించారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని బిటెక్ రవి వారికి హామీనిచ్చారు.

IN THE COURT OF 2 nd ADDITIONAL DISTRICT JUDGE: MADANAPALLI

I.A.No.250/2021
A.S.No.13/2015

Petitioners/Appellants: Smt R.C.Vijaya Lakshmi and another

VS

Respondents/Defendants: Smt M.Lakshmidevi and others

Notice to Respondent Nos.1 to 3

R1. M.Lakshmi Devi, W/o Achanna Naidu,
R2. M.Achanna Naidu, s/o Venkata Narasimha Naidu
R3. M. Chandra Sekhar Naidu, s/o Achanna Naidu
All are R/o 9/255, Kamma Street, Madanapalle Town, Annamayya District.

Sirs/Madams,

The above matter stands posted to 17-09-2024 for your appeara nce, hence you have to appear before the above said Court on 17-09-2024 at about 10.30 AM either in person or through your counsel and tofile your objections, if any failling which the matter will be decide against you as exparte.

//By order of the Court//

C.Sanjay Kumar,
Advocate for appellants/Petitioner, Madanapalle.

IN THE COURT OF 2 nd ADDITIONAL DISTRICT JUDGE: MADANAPALLI

I.A.No.249/2021
A.S.No.12/2015

Petitioners/Appellants: Smt R.C.Vijaya Lakshmi and another

VS

Respondents/Defendants: Smt M.Lakshmidevi

Notice to Respondent No .1

To
M.Lakshmi Devi, w/o Achanna Naidu, R/o. 9/255, Kamma Street, Madanapalle Town, Annamayya District.

Madam,

The above matter stands posted to 17-09-2024 for your appearance, hence you have to appear before the above said Court on 17-09-2024 at about 10.30 AM either in person or through your counsel and tofile your objections, if any failling which the matter will be decide against you as exparte.

//By order of the Court//

C.Sanjay Kumar,
Advocate for appellants/Petitioner, Madanapalle.

వైవియు ఇంచార్జ్ విసిగా కృష్ణారెడ్డిని తొలగించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప వైవియు ఇంచార్జ్ విసిగా వున్నా కృష్ణారెడ్డిని ప్రభుత్వం వెంటనే స్పందించి తొలగించాలని లేని పక్షంలో ఇంకా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శివశంకర్, గుజ్జుల వలరాజు అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ప్రధాన ద్వారం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన టీడీపీ ప్రభుత్వం యూనివర్సిటీల విషయంలో మంచి నిర్ణయం చేస్తుందని అనుకున్నామని కానీ ఇంతటి తీవ్ర లైంగిక ఆరోపణలు వున్నా క్రిష్ణారెడ్డిని నియమించడం అనేది ప్రభుత్వం విద్యార్థులకు ఎలాంటి సందేశం పంపినట్టు అని ప్రశ్నించారు. వర్సిటీ అనేది ఎంతో మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి వున్నాదని అలాంటి విశ్వవిద్యాలయంకు ఇంచార్జ్ వీసీగా కృష్ణారెడ్డిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర్ ఉపాధ్యక్షులు అక్కి రానంద్, చంద్ర, ఈశ్వర్ రెడ్డి అభిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐ శివశంకర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్ యాదవ్‌కు బి మఠం తెలుగుదేశం పార్టీ నాయకులు బ్రహ్మం గారిమఠం పోలీస్ స్టేషన్ నందు ఆయనకు సన్మానించారు. ఆయన కు పూలమాలతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడ మాల పోలిరెడ్డి, శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి సన్మానించి అనంతరం వారు మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలానికి వచ్చేసిన మైదుకూరు రూరల్ సిఐకు సన్మానించడం బదిలీపై వెళుతున్న మఠం ఎస్సైకు సన్మానించి అనంతరం వారు మాట్లాడుతూ మైదుకూరు రూరల్ బాధ్యతలు చేపట్టి బ్రహ్మంగారి మఠానికి పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడానికి వచ్చిన సిఐను సన్మానించడం అభినందనీయంగా ఉందని అదేవిధంగా బదిలీపై వెళుతున్న ఎస్సై విద్యాసాగర్ ను కూడా సన్మానించడం ఆయన బ్రహ్మంగారిమఠంలో సేవ చేసి బదిలీపై వెళ్లడం కొంత బాధాకరంగా ఉందని ఉద్యోగ రీతిలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో తెలియజేసిన పార్టీ కార్యకర్తలు పెంచల్ రెడ్డి బోలా శ్రీనివాసులు ఆవుల దస్తగిరి నాయుడు గురవయ్య, రఘురామయ్య పాల్గొన్నారు.

డి నేలటూరు స్కూల్ కమిటీ చైర్మన్ ఏకగ్రీవం

విశాలాంధ్ర -కడప : వైయస్సార్ జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని దిగువ నేలటూరు పంచాయతీ డి నేలటూరు గ్రామ స్కూల్ కమిటీ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో స్కూల్ చైర్మన్ ఎన్నిక జరిగింది. చైర్మన్ గా అక్కిదాసరి ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికైన చైర్మన్ అక్కిదాసరి ప్రసాద్‌ను స్కూల్ ప్రధానోపాధ్యా యులు ప్రమాణ స్వీకారం చేయిం చారు. ఈ ఎన్నిక టిడిపి సీనియ ర్ నాయకులు మన్యం. రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మన్యం. ఈశ్వర్ రెడ్డి,అక్కిదాసరి దావీదు, పెంచల య్య, అక్కిదాసరి విజయ రావు, స్కూల్ లోని పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నీలం రామ్ చరణ్

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నీలం రామ్ చరణ్ నియమితులయ్యారు. దువ్వూరు-2 సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నీలం రామ్ చరణ్ ని విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తోట కూర కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టి రత్నం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రామ్ చరణ్ మాట్లా డుతూ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తాను మరియు సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని సంఘం అధ్యక్షులు నా మీద ఉంచిన నమ్మకానికి తప్పకన్యాయం చేస్తానని చెప్పడం జరిగింది.

అక్రమ వ్యవహారాలకు అడ్డుకట్ట పడేనా..!

ప్రభుత్వ భూమి పరిరక్షణ సాధ్యమేనా- నూతన తాహసీల్దార్ ముంగిట పలు సవాళ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : చట్టాలను, ప్రభుత్వ నియమ నిబంధనలను తొక్కి పడేసి ఇష్టాను సారం అక్రమాలకు పాల్పడుతున్న వారికి ఇప్పటికైనా కళ్లెం పడేనా అన్న చర్చ ఊపందుకుంది. లక్ష్మీదేవి వీరపు నాయునిపల్లె మండల తాహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించడంతో మండలంలో కొనసాగుతున్న అక్రమ దందాలకు ఏ మేరకు అడ్డుకట్ట పడుతుందోనన్న ప్రశ్న ఉదయిస్తోంది. వీరపునాయునిపల్లె మండలంలో అక్రమాలకు కరువు లేదు. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం మొదలుకొని విలువైన ఖనిజ సంపదను దోచుకుంటున్న వైనాలు బహిరంగ రహస్యమే. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైె సదరు వ్యక్తులు పంటలను కూడా సాగుచేస్తున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. ఈ వ్యవహారంలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగుల సహకారం కూడా ఉన్న విషయాలు ఇదివరకే బహిర్గతం అయిన విషయం విదితమే. విచారణ పేరిట కాలయాపన మినహా సదరు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా భూ కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంటుంది. అలాగే ఈ మండల పరిధిలోని ఇసుక సైతం యధేచ్ఛగా అక్రమ రవాణాకు గురవుతోంది. అంతేకాకుండా గ్రావెల్, ఎర్రమట్టి, సుద్దమట్టి ప్రభుత్వ భూముల్లోని ఎర్ర, నల్లమట్టిని సైతం ఇతర ప్రాంతాలకు అక్రమార్కులు తరలిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. ఇవన్నీ సంబంధిత సదరు ప్రభుత్వ శాఖల అధికారులకు తెలియని విషయాలు కావు. అయినప్పటికీ అక్రమ దందా నిరాటంకంగా కొనాసగుతుండడం వెనుక బలీయంగా పనిచేస్తున్న అదృశ్య శక్తులేవో సమాజా నికి తెలియాల్సిన అవసరం ఉంది. వాస్తవానికి రెవెన్యూ శాఖలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ఉంటారు. సమాచార వ్యవస్థ ఉన్నప్పటికీ అక్రమ దందాలు నిర్విఘ్నంగా ఎలా కొనసాగుతున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇలాంటి అనేక సవాళ్ల మధ్య నూతన తాహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీదేవి ఏ మేరకు ఈ అక్రమ వ్యవహారాలపై దృష్టి సారిస్తారో వేచిచూద్దాం.

రక్త హీనతను నివారించాలి

విశాలాంధ్ర -కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల చిన్న కడప సందు రక్తహీనతను నివారించే కార్యక్రమంలో భాగంగా వీక్లీ ఐరన్ పోలిక్ సప్లిమెంట్ (డబ్ల్యు ఎఫ్ ఎస్) ప్రతి బేస్తవారము పాఠశాల యందు విద్యార్థులకు ఐరన్ మాత్రలు ఇస్తారని మరియు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ మాత్రలు(ఆల్బెండజోల్) ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మరియు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరముల పరిశుభ్రత గురించి, ఆరు బయట మలవిసర్జన చేయకూడదని చెప్పారు. మరి యు ఆడపిల్లలు 18 సంవత్సరాలు దాటిన తర్వాతనే వివాహము చేసుకునవలెనని, 18 సంవత్సరముల లోపల వివాహము చేసుకున్నట్లయితే మానసికంగా ,శారీరక ముగా ఎదుగుదల ఉండదు .కాబట్టి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. మరియు మాత, శిశు మరణ ములు సంభవించు అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. డాక్టర్ రమేష్ ఆర్.బి.ఎస్.కె కోఆర్డినేటర్ మాట్లాడుతూ రక్తహీన తను నివారించ డానికి సకాలం లో రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. తర్వాత విద్యార్థులకు టాబ్లెట్ ఐరన్ మింగించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉష, యు పి హెచ్ సి వికలాంగుల కాలనీ డాక్టర్ అనూష, డిప్యూటీ డెమో రమణమ్మ, కుమారి హెచ్ ఈ, రమణ ఆర్ కె ఎస్ కె, నవీన్ ఆర్ బి ఎస్ కే, ఏఎన్ఎం,ఆశ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల మూసివేయాలన్న నిర్ణయం దుర్మార్గం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేటందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తుంటే ,విద్యార్థుల సంఖ్య తగ్గిందని సాకు చూపి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లను మూసివేయాలని ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గం, దురదృష్టకరమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. 2022 జూన్ 10 వ తేదీన వైకాపా ప్రభుత్వం జారీచేసిన జీవో 117 ప్రాథమిక విద్య ఉసురు తీసిం దన్నారు. ఈ జీవో ప్రకారం 3,4,5 తరగతులను ప్రాథమిక విద్య నుండి విడగొట్టి సమీపంలో వుండే ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1,2 తరగతులు మాత్రమే మిగిలాయన్నారు. అందువల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. రాష్ట్రం లో 37000 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయని, ఇందులో 20వేల పాఠశాలల్లో 10 నుంచి 20 లోపు విద్యార్థులు ఉన్నారని, 4992 పాఠశాలల్లో 10 లోపు విధ్యార్థులు న్నారు. 501 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి మాత్రమే ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 12వేల ఏ కోపాధ్యాయ పాఠశాలలు న్నాయని, దీనికంతటికీ కారణం జీవో 117. ఈ జీవో ను రద్దు చేయాలని గతంలో టిడిపి కూడా డిమాండ్ చేసిందన్నారు. అధికారం లోకి వచ్చాక పట్టించుకోవడం లేదని తెలిపారు. 10 లోపు విద్యార్థులు వున్న ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలు మూసివేయాలని ప్రభు త్వం ఆలోచిస్తూ ఉందని, అదే జరిగితే రాష్ట్ర వ్యాప్తం గా 4992 ప్రభుత్వ ప్రాథమిక స్కూళ్లు మూతపడుతా యని హెచ్చరించారు. ఈ నిర్ణయం విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకమని, స్కూళ్ల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, అలాగే జీవో 117 ను రద్దు చేసి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు..

ఆలయానికి మైకు అందజేత

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని వై.కోడూరు గ్రామంలో గల శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయాని కి గ్రామానికి చెందిన కె.శివ శంకర్‌రెడ్డి తన తండ్రి దివంగత ఎర్రపురెడ్డి జ్ఞాపకార్థం భగవద్గీత శ్లోకం వినిపించే బెల్లుతో పాటు మైకు సెట్‌ను అందజేశారు. బెల్లు ఎన్ని గంటల సమయం అయితే అన్ని మార్లు మ్రోగుతుంది. శివ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి ఇవి అందజేయడం తమకు సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు తల్లిదండ్రుల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండలంలోని 60 ప్రభుత్వ పాఠశాలలో హై స్కూల్ 10, ఎంపీపీయు స్కూల్ 50 ప్రస్తుతం రెండు స్కూల్ మాత్రం (గురుకుల పాఠశాల) ఎద్దులయపల్లె స్కూల్లో తల్లిదండ్రులు అభివృద్ధి కమిటీ వాయిదా పడడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య పేర్కొన్నారు. మిగతా పాఠశాలలో తల్లిదండ్రు ల అభివృద్ధి కమిటీని యధావిదంగా కమిటీని నిర్ణయించడం జరిగిందని చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-గాలివీడు: ఎగువగొట్టివీడులో స్కూల్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన విద్యాకమిటీ చైర్మన్ గా పఠాన్ ఫైజుల్లా ఖాన్,వైస్ చైర్మన్ గా చిలకల రెడ్డి ప్యారీ,కోఆప్షన్ సభ్యులుగా ప్రభాకర్ నాయుడు, మల్లికార్జున ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌళిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమా లపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు స్పష్టం చేశారు.

In The Court of the Hon'ble Ist Addl Dist Judge: Kadapa
M.V.O.P No. 156/22
Mekala Suneetha ...Petitioner.
VS
N.Eswaraiah, s/o Chinna Pullanna, Major, Hindu, Owner of car bearing No.Ap-09-CQ-5992, R/o D.No.4-8-175-1, Chavva Sudhakar Reddy Street, Pulivendula Town, Kadapa Dist. RespondentNo.1

Notice

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వాదిపై ప్రతివాది యొక్క కారు ఆక్సిడెంటులో కలిగిన గాయములకు గాను, వాది ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటిషను వాయిదా 28-08-2024 వ తేదిన ఉదయం 10-30 గంటలకు వాయిదా వున్నది. కావున పై కోర్టు నందు వకీలుద్వారా గానీ, లేక ఖుద్దునగానీ హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానిం చబడును.

పి, శ్రీకాంత్ రెడ్డి
అడ్వకేట్, కడప

కెవిఆర్ తృతీయ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గోపి కృష్ణ పాఠశాల నందు గురువారం నాడు గోపికృష్ణ విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరో విద్యార్థులను భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా తీర్చిదిద్దిన కోనేటి రమణారెడ్డి (కెవిఆర్) తృతీయ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషన్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం కే.వీ.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గతంలో కోనేటి రమణా రెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా, ప్రకృతి వైపరీత్యాలు వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు సైతం ఎంతో సహాయం అందించారన్నారు. ఆయన ఏర్పాటుచేసిన గోపికృష్ణ విద్యాసంస్థల వల్ల ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని కొనిఆడారు. స్వర్గీయ రమణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కోనేటి కృష్ణ ప్రదీప్‌రెడ్డి, సందీప్ రెడ్డి 500మందికి నిత్యావసర వస్తువులు, మొక్కలు పంపిణీ చేశారు. బీజేపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మకు ఒక చెట్టు అని మోడి ఇచ్చిన నినాదంతో ఇక్కడ పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. కేవీఆర్ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గౌరీనాథ్, అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరిశంకర్, రవి, గురు, కొండయ్య, విక్రాంత్, ప్రొద్దుటూరు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-గాలివీడు: మండల వ్యాప్తంగా గురువారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావ రణంలో సజావుగా సాగినట్లు మండల వైద్యాధికారులు పిల్లి నాగరాజు, శ్రీనువాసులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 69 ప్రాథమిక పాఠశాలలు,5 ప్రాథమికోన్నత పాఠశాలలు,8 ఉన్నత పాఠశాలల్లో యాజమాన్య కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షించారన్నారు. విద్యాకమిటీ ఎన్నికలు సజావుగా సాగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు,మండల విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వీరభద్రస్వామి సేవలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని ప్రజల ఆహ్వానం మేరకు గురువారం ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి చిట్వేల్ కు వెళ్లి ప్రజలు సుభిక్షంగా ఉండాలని భక్తి శ్రద్ధలతో వీరభద్రస్వామి వారికి, శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషే కాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రోచ్ఛా రణల మధ్య ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను, వరలక్ష్మి ని పూర్ణకుంభంతో ఆశీర్వాదించారు. స్థానికులు వరలక్ష్మి ని భక్తిశ్రద్ధలతో ఘనంగా అభినందించారు. ఈ కార్య క్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు, సాలవ రమణ రాజు, లారీ సుబ్బరాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఐ అనిల్‌కుమార్‌ను బదిలీ చేయండి

ఎస్పీకి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అర్బన్ స్టేషన్ ఎస్ఐగా నియమించిన అనిల్‌కుమార్‌ను తక్షణమే బదిలీ చేసి ఆయన స్థానంలో సమర్థవంతమైన ఎస్ఐని నియమించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఎస్పీకి విన్నవించారు. ఆ మేరకు వివరాలను ఆయన గురువారం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో సింహాద్రిపురం ఎస్ఐగా అనిల్‌కుమార్ పనిచేశారన్నారు. అప్పట్లో టీడీపీ నాయకుల పట్ల హేళనగా చూశారన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా టీడీపీకి చెందిన పాటలను ఎక్కడా వినియోగించవద్దంటూ హుకుం జారీచేశారన్నారు. టీడీపీ రూపొందించిన సైకో పోవాలి సైకిల్ రావాలి అన్న పాటను మండలంలో ఎక్కడా కూడా వినిపించకుండా తమ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. పోలింగ్ రోజున అనేక అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపైనా తమ కుటుంబ సభ్యులపైనా దురుసుగా వ్యవహరించడమే కాకుండా అవమానాలకు గురిచేశారన్నారు. అంతకు ముందు గతంలో పులివెందుల ఎస్ఐగా కూడా పనిచేశా రని, అదే సమయంలో అవినీతి అక్రమాలకు పాల్పడటంతో ఉన్నతాధికారులు విచారణ కూడా చేపట్టిన విషయాన్ని రామగోపాల్‌రెడ్డి గుర్తుచేశారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావడంతో అనిల్‌కుమార్‌పై చర్యలు తీసుకున్నారన్నారు. అర్హత లేకున్నా ఆయన కుటుంబ సభ్యుల పేరిట ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కారును కూడా తీసుకున్నారన్నారు. వైసీపీ నాయకులతో అనిల్‌కుమార్‌కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించారని తెలిపారు. ప్రస్తుతం పులివెందులకు ఎస్ఐగా నియమించిన అనిల్‌కుమార్‌ను బదిలీ చేసి ఆయన స్థానంలో సమర్థవంతమైన ఎస్ఐని నియమించాలని ఎస్పీని కోరినట్లు ఆయన వెల్లడించారు.

చెదురు మదురు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతం

88 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర - సుండుపల్లె : పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు ప్రతిపక్ష వైసిపి నాయకులు రాజకీయ రంగు దిద్దారు. మండల వ్యాప్తంగా 88 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గురువారం ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు ప్రారంభమయ్యాయి. అయితే వైసీపీ నాయకులు యాజ మాన్య కమిటీ చైర్మన్ లుగా తమ మద్దతుదారులను పెట్టుకోవాలని కొన్ని ప్రాంతాలలో ప్రయత్నాలు చేశారు.కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వైసిపి మద్దతుదారు లుగా వచ్చిన రాజకీయం చేసేందుకు ప్రయత్నించిన వారిని అడ్డుకున్నారు.మండలంలోని పింఛా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల తర్వాత ఉపాధ్యాయుల ఆదేశాల మేరకు ఎస్ ఎం సి ఎన్నికలకు వచ్చిన వారిని వైసీపీ మద్దతుదారులు అక్కడి నుండి పంపించే ప్రయత్నాలు చేశారు.ఈ విషయం తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షులు కళ్ళెరెడ్డప్పతో పాటు టిడిపి బిజెపి నాయకులు అక్కడికి చేరుకుని ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టారు. అయితే అక్కడికి వైసిపి మండల అధ్యక్షుడు రామస్వామి రెడ్డి కొంతమంది వైసిపి నాయకులతో కలిసి తమ వారికి చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. అక్కడ ఉన్న ఉపాధ్యా యులను,విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూటమినేతలు తెలిపారు. యాజమాన్య కమిటీ జరుగుతున్న సమయంలో తాను చెప్పిన వ్యక్తిని నియమించ లేదన్న కోపంతో ఉపాధ్య యులపై శివాలెత్తిపోయారు. ఏకంగా పాఠశాలలో యాజమాన్య కమిటీ రాస్తున్న ఓ ఉపాధ్యాయుని బెదిరించి, నువ్వు ఎలా రాస్తావో రాయి నేను కేసు పెడతానని భయ భ్రాంతులకు గురి చేశారు. పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్త లు, టిడిపి నాయకులు అక్కడికి చేరుకోవడంతో పాఠశాల సమయం కంటే ముందే విద్యార్థులను ఉపాధ్యాయులు ఇంటికి పంపించేశారు.పాఠశాలలో గందరగోళం నెలకొన డంతో కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయి న కూడా ఈ విధంగా హంగామా చేయడం హాస్యస్పదంగా ఉందని పలువురు మాట్లాడుకున్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో ఎస్సై ఎస్ కె ఎం హుస్సేన్, పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో చైర్మన్ గా రామాంజులు, వైస్ చైర్మన్ గా కోదండ తో పాటు యాజమాన్య కమిటీ ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. యాజమాన్య కమిటీ పూర్తి కావడంతో టిడిపి నాయకులు చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానించి ప్రభుత్వ బడులా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్లే రెడ్డప్ప, ప్రసాద్ రాజు, మోహన్ బాబు నాయుడు, శివకుమార్ నాయుడు, చంద్రమౌళి, మాలేపాటి సురేష్ నాయుడు, శివరాం నాయుడు, బెల్లల రమణ, రమణ, నాగేంద్ర పాల్గొన్నారు.

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్రాభివృద్ధి: డీఈఓ

విశాలాంధ్ర-సంబేపల్లి : తల్లిదండ్రుల భాగస్వామ్యం తోనే పాఠశాలల సమగ్ర అభివృద్ధి సాధ్యమని జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను గురువారం ఆయన పరిశీలించారు మండలంలో 62 ప్రాథమిక పాఠశాల 3 ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తో కలిపి పది చోట్ల పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయన్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ఉన్నారన్నారు. ఇంటిదగ్గర తమ పిల్లల నడవడికను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీకి నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్కొక్క తరగతి ముగ్గురు సభ్యుల చొప్పున మొత్తం 24 మందిని యాజ మాన్య కమిటీ సభ్యులుగా సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు ఎంపిక చేసుకున్నారు. సంబే పల్లి ఉన్నత పాఠశాల చైర్మన్ రెడ్డిరాణి వైస్ చైర్మన్ పఠాన్ బాబ్జిని మోడల్ స్కూల్ చైర్మన్ రెడ్డి మోహన్, వైస్ చైర్మన్ లక్ష్మీదేవి పెద్ద జంగంపల్లి ఉన్నత పాఠశాల చైర్మన్ వీరేంద్ర వైస్ చైర్మన్ స్వాతి ప్రాథమిక పాఠశాల దేవేంద్ర వైస్ చైర్మన్ మౌనిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవాలు జరిగా యి అనంతరం పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటుపడ తామని నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ పెద్ద జంగంపల్లి ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ సభ్యత్వాన్ని రద్దు చేయండి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో వార్డు మెంబర్ గా ఉన్న కొత్తూరు మహేష్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని టిడిపి నేత రజనీకాంత్ రెడ్డి (సూరి) కోరారు. గురువారం ఎంపిడిఓ సంపతి దివిజాను టిడిపి నేత కలిసి వార్డు మెంబరు మహేష్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. వార్డు మెంబరుగా పని చేస్తున్న కొత్తూరు మహేష్ విజయవాడలో ఫైబర్ నెట్ లో ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ రాజ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగం చేస్తూ వార్డు మెంబరుగా చలామణి కావడం పట్ల వార్డు మెంబరు సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ఉద్యోగం చేస్తున్నా వారు ప్రజాప్రతినిధులుగా ఉండేందుకు వీలు లేదన్నారు. కాబట్టి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వార్డు మెంబరు కొత్తూరు మహేష్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎంపిడిఓను కోరారు. ఈ మేరకు స్పందించిన ఎంపిడిఓ సంపతి దివిజా వార్డు మెంబరుపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపి చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు మెంబరుకు నోటీసు కూడ పంపించడం జరుగుతుందని చెప్పారు. విచారణ కూడ చేస్తామని హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రస్తుత వాతావరణంలో పెరుగుతున్నటువంటి కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మదర్ తెరిసా ఫౌండేషన్ విజయ్ కుమార్ అన్నారు. జె బి ఎ ఎస్ ది ప్రిజర్వేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణం లో భాగంగా స్థానిక ఆంజనేయపురంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్నట్లయితే మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. పల్లె ప్రాంతాలలోనే కాక పట్టణ పరిసరాల్లో విద్యాసంస్థలలో ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ఆయన సూచించారు. జేబీఏఎస్ ది రిజర్వేర్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ పర్యావరణం దెబ్బతింటున్న కారణంగా గాలిలో ఆక్సిజన్ లెవెల్స్ తక్కువయే అవకాశాలుంటాయన్నారు. విపత్తుల నుంచి బయటపడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వాలంటీర్స్ అయిన ఎన్ఎస్ఎస్ విక్రమ్ చరణ్ పాల్గొన్నారు.

పులివెందుల అర్బన్‌స్టేషన్ ఎస్ఐగా అనిల్‌కుమార్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌గా అనిల్‌కుమార్ నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో తన వంతు కృషి చేస్తా న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులను సమర్థవంగా నిర్వహిస్తానన్నారు. అసాంఘిక కార్య కలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తేలేదన్నా రు. జూదం, మట్కా, ఎర్రచందనం అక్రమ రవాణా, మద్యం బెల్టు షాపుల నిర్వహణ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తానన్నారు.

వద్దిరాల పాఠశాల అభివృద్ధికి కృషి

చైర్మన్ కొర్రపాటి హరి

విశాలాంధ్ర - మైలవరం: మండలంలోని వద్దిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన కొర్రపాటి హరి తెలిపారు. పాఠశాల కమిటీ చైర్మన్ ఎన్నికలు మండల వ్యాప్తం గా గురువారం ప్రశాంతంగా నిర్వ హించారు. మండలంలోని వద్దిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా హరి, వైస్ చైర్మన్ గా ఐజా సరళ, కోశాధి కారి గా సంజవరాయుడు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వద్దిరాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, సూర్యపేద్ది రాజు యాదవ్, కొండయ్య యాదవ్, పాపిరెడ్డి మరియు గ్రామ పంచాయతీ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మండలంలోనే వద్దిరాల పాఠశాలను ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని చైర్మన్ హరి విలేఖ రులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామేశ్వరరెడ్డి, బాలరాజు యాదవ్, బాల హుస్సేన్ రెడ్డి, అల్లం రాజు గంగాధర్ యాదవ్,లక్ష్మన్న, హాజీవలి, పెద్ద ఓబులేసు, అశోక్,అంకల్, వంశీ, గంగయ్య యాదవ్,పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణతో..అధిక దిగుబడులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : పంటలలో చీడ పీడల నివారణ కు కేవలం రసాయ నిక పురుగు మందులే గాక పసుపు, తెలుపు జిగురు పల్లాలు, నీమాస్త్రం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలగు జీవ సంబంధిత కీటక నాశనులను ఉపయోగిస్తూ సమగ్ర సస్య రక్షణ విధానములో ముందుకెళితే అధిక దిగుబడులు సాధించవచ్చునని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జయ రాణి పేర్కొన్నారు. గురువారం గంగనపల్లి గ్రామంలో నిర్వహిం చిన పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ రైతులు సమగ్ర సస్యరక్షణ విధానాలను అందిపుచ్చుకోవాలన్నా రు. సమగ్ర సస్యరక్షణ విధానాలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని, మిత్ర పురుగులను కాపాడతాయని, అనవసరపు పెట్టుబడి ఖర్చును తగ్గిస్తాయని, నాణ్యతతో కూడిన ఆరోగ్యకరమైన అధిక దిగుబడినిస్తాయని, వ్యవసాయ సిబ్బంది తప్పక విధానాన్ని రైతాంగానికి చేరువచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతాంగం పాల్గొన్నారు.

జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

(మొదటి పేజీ తరువాయి) ఎక్కడా గ్యాప్ లేకుండా.. ఎప్పటికప్పుడు డేటా ఫుల్ ఫిల్ చేయాలన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఏదైనా సహాయ సహకారాల కోసం.. రాష్ట్రస్థాయిలో ఒకరు, కేంద్ర స్థాయిలో ఒకరు ప్రాబరీ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారన్నారు. వినూత్నమైన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చేందుకు ప్రతి శాఖ సంసిద్ధం అవ్వాలని.. జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్,సిపిఒ వెంకట్రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అనురాధ, తదితర అధికారులు హాజరయ్యారు.

ప్రశాంతంగా పాఠశాల కమిటీ ఎన్నికలు

కూటమి పార్టీలకు చెందిన నేతలు సంబరాలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల వ్యాప్తంగా గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికలు పట్టణ, మండల వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. అన్ని పాఠశాలల్లో సంబంధిత ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలకు పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఓట్లు వేసి విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు సంబంధిత పాఠశాల ఎన్నికల నిర్వాహకులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ముఖ్యంగా రాజంపేట పట్టణంలోని మన్నూరు, జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల, మండలంలోని గుండ్లూరు తదితర ఉన్నత పాఠశాలల వద్ద ఎన్నికలు వాడి వేడిగా జరిగాయి. ఇరు వర్గాల వారు అక్కడికి చేరుకోవడంతో మన్నూరు సిఐ రామాంజనేయులు ఈ పాఠశాలలను సందర్శించి పాఠశాల వద్ద మోహరించి ఉన్న టిడిపి ఇతర పార్టీ నాయకులను అక్కడ నుంచి పంపించేశారు. ఘర్షణలు చోటు చేసుకునే పాఠశాలల వద్ద తమ సిబ్బందితో ముందస్తుగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో మండలంలో విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 90 శాతం పాఠశాలల చైర్మన్లను కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులనే తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. దీంతో ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ ఇతర కమిటీ సభ్యులతో ఆయా గ్రామాల్లో పాఠశాలల వద్ద కూటమి పార్టీలకు చెందిన నాయకులు విజయ దరహా సాన్ని చూపిస్తూ బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముమ్మడి మధన్ మోహన్, రెడ్డి గంగ బాబు రెడ్డి, ముమ్మడి వేణుగోపాల్ రెడ్డి, పసుపులేటి చంద్రశేఖర్,పల్లం దొరబాబు, మల్లిశెట్టి శివకుమార్ పాల్గొన్నారు.

సజావుగా పాఠశాల మేనేజ్‌మెంట్ ఎన్నికలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలు సజావుగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలియజేశారు. సిఐ నరేష్ బాబు, ఏ.ఓ. త్రిమూర్తిరెడ్డిల తో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించా మన్నారు. ఈ ఎన్నికల నిర్వహణను ఎర్రగుంట్ల సిఐ నరేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహిం చారు. 50 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయని అన్నారు. అందులో 41 ప్రాథమిక పాఠశాలలకు గాను 39 పాఠశాలలలో ఏకగ్రీవంగాను, 2 పాఠశాలలో ఓటింగ్ పద్ధతి ద్వారా, 4 ప్రాథమికోన్నత పాఠశాలలకు గాను అన్ని పాఠశాలలో ఏకగ్రీవం గాను 5 ఉన్నత పాఠశాలలో 3 పాఠశాలలో ఏకగ్రీవం గాను, 2 పాఠశాలలో ఓటింగ్ పద్ధతి ద్వారా ఆయా పాఠశాలల చైర్మన్, వైస్ చైర్మన్‌లను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారని తెలిపారు. ఈ పాఠశాలల యాజమాన్య కమిటీ, పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పాఠశాల కమిటీ దాతల సహాయముతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని, అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుదలకు కూడా కమిటీలు దోహదపడాలని ఆయన తెలియజేశారు.

రోడ్డు భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా

విశాలాంధ్ర -మైలవరం : సామాజిక భద్రతను పెంపొందించడంతో పాటు రోడ్ భద్రత పై తగిన జాగ్రత్తలు అవసరమని దాల్మియ సిమెంట్ పరిశ్రమ కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా అన్నారు. అనంతరం దాల్మియా భారత్ లిమిటెడ్ (డీబీఎల్) ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. దాల్మియా భారత్ లిమిటెడ్‌కు చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆధ్వర్యంలో బైక్ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొని ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేమే కాకుండా ప్రమాదంలో రక్షణనిచ్చే 200 క్రాష్ హెల్మెట్‌లను స్థానికంగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగిన వ్యక్తులకు యూనిట్ హెడ్ సిన్హా పంపిణీ చేశారు. కడప ప్లాంట్‌లోని సీఎస్ఆర్ బృందం 100 హెల్మెట్‌లను కడప జిల్లా కలెక్టర్‌కు అందించగా, మిగిలిన హెల్మెట్‌లను పొరుగు గ్రామాలలోని అర్హులైన వారికి పంపిణీ చేసినట్లు దాల్మియ అధికారులు తెలిపారు. భద్రతకు సంబంధించిన పలు అంశాలపైన అవగాహన కల్పిస్తూ., సంబంధిత సమాచారంతో కూడిన కరపత్రాలు, మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ ర్యాలీ...క్రమంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో భద్రతా సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రతిస్పందిస్తుందని, ఈ విషయంలో హైకోర్ట్ ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా కలెక్టరేట్ ద్వారా దిద్దుబాటు చర్యలకు పిలుపునిచ్చినట్లు సిన్హా తెలిపారు. ఈ సందర్భంగా కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.., సామాజిక భాధ్యతగా నిర్వహించిన తమ ప్రయత్నం సమాజ భద్రత, బాధ్యతాయుతమైన పౌరుల పట్ల కొనసాగుతున్న వారి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా రోడ్డు భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో రక్షణనిచ్చే హెల్మెట్‌లను అందిం చామని పేర్కొన్నారు.సురక్షితమైన ప్రయాణ నియమా లను ప్రోత్సహించడానికి, అందరికీ సురక్షితమైన వాతా వరణాన్ని అందించడానికి స్థానిక అధికారులు, కమ్యూ నిటీ సభ్యులు సైతం సహాకరించడం సంతోషంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, సంస్థ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీలు కూటమి వశం

విశాలాంధ్ర-చెన్నూరు : మండల వ్యాప్తంగా 24 పాఠశాలల్లో మొత్తం కూటమి వశమయ్యాయని విద్యాశాఖాధికారి తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి, సీఐ సూర్యనారాయణ యాదవ్ సమక్షంలో కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా హైస్కూలు విద్యా కమిటీ చైర్మన్‌గా సందానిబాష, వైస్ చైర్మన్‌గా లక్ష్మీదేవి అలాగే బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా కస్తూరి, వైస్ చైర్మన్‌గా అతికారి కిశోర్‌లను ఎన్నుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు లేకుండా ఏకగ్రీవంగా పేరెంట్స్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం తమ వంతు ఉపాధ్యాయుల ఆదేశాల మేరకు పనులు చేస్తామని అలాగే అభివృద్ధికి మా వంతు సహకారాన్ని అందిస్తామని వారు తెలిపారు.

విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని పోరుమామిళ్లలో జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ కె పద్మనాభం ఆధ్వర్యంలో గురువారం విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో ఏకగ్రీవమయ్యాయి. విద్యా కమిటీ చైర్మన్ గోపి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జడ్పీ ఉర్దూ హై స్కూల్ హెడ్మాస్టర్ బాల రంగయ్య ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన విద్యా చైర్మన్ షేక్ మహమ్మద్ జబ్బార్, వైస్ చైర్మన్ షేక్ రజియా బేగం, ఓఎల్ఎఫ్ ఎలిమెంటరీ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ జెస్సి ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ గన్నుల గల్లా ద్వారక, వైస్ చైర్మన్ సుజనా. పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ తెలుగుదేశం పార్టీ సర్పంచి యనమల సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో చెన్ను రమణ, లక్ష్మణరావు చొక్కం, జనసేన పార్టీ లక్ష్మయ్య, ధర్వేష్, చెన్ను ప్రసాద్, జనసేన పార్టీ కార్యకర్త ఇమ్రాన్, పిన్నం ప్రసాద్, షరీఫ్, రంతుల్లా, మస్తాన్ నాయకులు పాల్గొన్నారు.

గంజాయికి బానిస కావొద్దు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యార్థులు, యువకులు గంజాయికి బానిసై బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని సీనియర్ న్యాయవాది మద్దిన శంకరయ్య పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీసు కమిటీ ఆధ్వర్యంలో గురువారం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ ఎం.భాస్కర్ రెడ్డి, జూనియర్ సివిల్ కోర్టు టైపిస్టు భ్రమరాంబ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో నీటి సమస్యను తీర్చడంలో బాస్ ప్రయత్నం సఫలం

విశాలాంధ్ర- పీలేరు :సుధీర్ఘ కాలంగా ఉన్న ఎస్సీ కాలనీలో నీటి సమస్యను తీర్చుడంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు చేసిన ప్రయత్నం సఫలం అయింది. ఈ సందర్భంగా పాల కుంట శ్రీనివాసులు మాటలాడుతు పీలేరు మండలం, యర్రగుంటపల్లి పంచాయితీ, ముడుపులవేములవారిపల్లి ఎస్సీ కాలనీకి నీటి సమస్య ఉండడంతో గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ నిధుల కింద 9.84 లక్షల వ్యయంతో 29-4-2023 వ సంవత్సరంలో ఎస్సీ కాలనీ వాసుల కొరకు బోరు వేశారు. బోరు వేసినప్పటి నుంచి ఎస్సీ కాలనీకి ప్రత్యేక పైప్ లైన్ వెయ్యకుండా ఉండడంతో ముడుపులవేములవారిపల్లి ఎస్సీ కాలనీవాసులు వారి సమస్యను గత సంవత్సరం కాలం నుంచి పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించకపోవడంతో ముడుపులవేములవారిపల్లి ఎస్సీ కాలనీవాసులు భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు కి వారి సమస్యను తెలియజేయడంతో ఆయన అన్నమయ్య జిల్లా పంచాయతీ రాజ్ జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో జిల్లా అధికారులు స్పందించి ముడుపుల వేములవారిపల్లి ఎస్సీకాలనీ లో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని పీలేరు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో వారి ఆదేశాల మేరకు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఎస్సీ కాలనీ సంద ర్శించి నీటి సమస్యను తీర్చాలని కోరడంతో నేడు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు నాయక్, విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి కాలనీని సందర్శించి త్వరలో ఎస్సీ కాలనీ కి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసి ,సింటెక్ ట్యాంక్ ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చూస్తామని కాలనీవాసులుగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రారెడ్డి, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, ఎస్సీ కాలనీవాసులు గుండ్లూరు రవీంద్ర, దప్పేపల్లి ఆనంద, గుండ్లూరు నాగేంద్ర, దప్పేపల్లి సురేంద్ర, చీకటి పల్లి మనీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలసిన కలప రవి

విశాలాంధ్ర- పీలేరు :అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, బలిజసేన పిఆర్వో కలప రవి తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లి ముందుకు వెళ్లుతామని తెలిపారు బలిజ సేన రాష్ట్ర కార్యదర్శి పుట్ట ధరణి కుమార్ రాయల్స్ మరియు ఏరుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు తిరుపతి నియోజకవర్గం జనసేన పార్టీ 1 వా వార్డు అధ్యక్షురాలు ఉయ్యాల మధులత మరియు తిరుపతి నియోజకవర్గం జనసేన పార్టీ 9వ వార్డు అధ్యక్షురాలు మరియు బలిజ సేన రాయలసీమ జోన్ మహిళ ఇంచార్జ్ పుట్ట శిరీష రాయల్స్ మర్యాదపూర్వకంగా కలిశారు.

సజావుగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-గుర్రంకొండ : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల్లో యాజమాన్య కమిటీ ఎన్నికలు గుర్రంకొండ మండలంలో గురువారం సజావుగా జరిగినట్లు ఎంఈఓ సురేంద్రబాబు తెలిపారు గుర్రంకొండ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ 2024 ఎన్నికలను జిల్లా కలెక్టర్ అన్నమయ్య జిల్లా మరియు విద్యాశాఖ కమిషనర్ అమరావతి వారి ఆదేశాల మేరకు 8. 8 .2024న గుర్రంకొండ మండలంలోని 48 ప్రాథమిక పాఠశాలలు ,10 ప్రాథమికోన్నత పాఠశాలలు, 9 ఉన్నత పాఠశాలలో ఎన్నికలను నిర్వహించడం జరిగినది. అన్ని పాఠశాలల్లోనూ ఎన్నికలు సజావుగా పూర్తి చేయడం జరిగినది. ఇందుకు సహకరించినటువంటి మండల రెవెన్యూ సిబ్బందికి, మండల అభివృద్ధి కార్యాలయం, సచివాలయ సిబ్బంది మరియు ఎన్నికల నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలోగుర్రంకొండ మాజీ సర్పంచ్,నౌషాద్ అహ్మద్ నాయన జగదీష్,ఏళ్ళుట్ల మురళీ, మహాత్మా రెడ్డి,ఎంపీటీసీ ప్రసాద్ ,చలమరెడ్డి,చంద్రబాబు,మేకల చలపతి,,ప్రదీప్ చంద్,ఆనంద్,నారాయణ,అనిల్,వెంకట రమణ, రెడ్డెప్ప రెడ్డి ,సుధాకర్, రెడ్డి శేఖర్ , తదితరుల పర్యవేక్షణలో గుర్రంకొండ మండలం లోని పాఠశాల చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవం అవ్వడం జరిగింది చైర్మన్, వైస్ చైర్మన్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

కూటమి శ్రేణుల్లారా సంయమనం పాటించండి

- కక్ష సాధింపు చర్యలకు పాల్పడకండి
- అనవసరంగా కేసులలో ఇరుక్కోకండి
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకండి
- అతిక్రమిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది
- కూటమి సమావేశాల్లో ఎమ్మెల్యే నల్లారి కిషణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:సంయమనం పాటించండి.. కక్ష సాధింపు చర్యలకు కాలు దువ్వకండి.. అనవసరంగా కేసులలో ఇరుక్కోకండి.. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకండి.. తొందరపడితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది.. అని పీలేరు ఎమ్మెల్యే కిషణ్ కుమార్ రెడ్డి కూటమి కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. పీలేరు ఎమ్మెల్యేగా మొట్టమొదటిసారి అత్యంత భారీ మెజారిటీతో గెలిచిన నల్లారి కిషణ్ కుమార్ రెడ్డి అత్యంత పారదర్శకంగా పరిపాలన సాగించడానికి కంకణం కట్టుకున్నట్లు ఆయన మాట తీరే తెలియజేస్తోంది. దీనికి ఉదాహరణగా ప్రమాణ స్వీకారం అనం తరం పీలేరు నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలోనూ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కిషణ్ కుమార్ రెడ్డి చెప్పిన మాటలే సాక్ష్యాలు గా నిలిచాయి. ఈ నేపథ్యంలో అయితే కూటమి పార్టీ శ్రేణులలో మాత్రం గత వైకాపా పాలనలో

తాము అనుభవించిన చేదు సంఘటనలను జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమను వైకాపా ప్రభుత్వంలో ఇబ్బందులకు గురిచేయడం గత అనుభవాలను కొందరు ఏ విధంగానైనా తమ ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని తద్వారా తమ ఆవేశాన్ని చల్లార్చుకునే పరిస్థితి ఏర్పడిందనేది బహిరంగ రహస్యం. అయితే ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే వైకాపా వారికి మనకు తేడా ఉండదని ఎమ్మెల్యే నల్లారి కిషణ్ కుమార్ రెడ్డి పలుమార్లు కూటమి శ్రేణులకు సూచించారు. అయినా కూడా అక్కడక్కడ జరుగుతున్న సంఘటనలకు శ్రేణులపై ఒకింత అసహనానికి లోనవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సీఎంచంద్రబాబు ఆధ్వర్యంలో ఏదైనా సమ స్యలు ఉంటే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని సరిదిద్దుకోవాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదని మరోసారి కూటమి శ్రేణులకు సూచిస్తున్నారు. దౌర్జన్యాలు చేయడం తమ ప్రభుత్వానికి వ్యతిరేకమని కూటమి శ్రేణులందరూ ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలని, స్థాని కంగా ప్రజల అభిమానాన్ని చూరగొనేలా వ్యవహరించాలని కోరారు.

పీలేరు ప్రభుత్వహైస్కూల్ కమిటీ చేర్మెన్ గా శ్రీ రాములు ఏకగ్రీవం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో జరిగిన ఎలక్షన్ లో కమిటీ చెర్మన్ గా పీలేరుకు చెందిన శ్రీరాములును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ మేరకు ఆయన మాటలాడుతు పాఠశాల అభిరుద్ధి విషయంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముందుకు వెళ్లుతామని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్టమైన భారీ బందో బస్తు ను పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి ఏర్పాట్లు చేసి పర్యవేశించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ కమిటీ చేర్మెన్‌గా రెడ్డి బాషా

విశాలాంధ్ర- పీలేరు: ఏపీ మోడల్ స్కూల్ కమిటీ చేర్మెన్ గా రెడ్డి బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం జరిగిన ఎన్నికలలో రెడ్డి బాషాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి బాషా మాటలాడుతు పీలేరు ఎమ్మెల్యే, కెవిపల్లి టీడీపీ మండల పార్టీ అధ్యక్షురాలు గీతమ్మ, రాజంపేట నియోజకవర్గ పార్లమెంటరీ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్రా రెడ్డిల సహకారంతో పాఠశాల చేర్మెన్ గా ఎన్నుకోవడం సంతోషదాయకమని తెలిపారు.కెవి. పల్లిలోని ఏపీ మోడల్ స్కూల్‌ను అభిరుద్ధి దిశగా తీసుకెళ్లాతమని పేర్కొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-రామసముద్రం :మండలంలో గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రశాంతంగా పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలు జరిగాయి ఎంఈఓ లు హేమలత ఆంజనేయులు పర్యవేక్షణలో మండలంలోని 83 పాఠశాలల్లో చైర్మన్ ఎన్నికలు జరిగాయి చెంబకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ గా శంకర మట్లవారిపల్లి కృష్ణమూర్తి మోడల్ స్కూల్ బాలాజీ అరికెల భువనేశ్వర్ రెడ్డి కేసి పల్లి రెడ్డప్ప రెడ్డి రామసముద్రం చాంద్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరిని పలు అభినందించారు కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్ను మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు కొండూరు నారాయణరెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ శంకర్ స్థానికం రాజేష్ బీసీ సెల్ వెంకటరమణ నాగరాజు యాదవ్ నాగరాజా ఈశ్వర్ రెడ్డి శ్రీనివాసులు నారాయణస్వామి సుబ్రహ్మణ్యంతదితరులు పాల్గొన్నారు

ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ గురించి రైతులకు శిక్షణ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం ముడుపులవేముల రైతు సేవ కేంద్రం పరిధిలోని బోడినాయినిదొడ్డి గ్రామంలో వేరుశనగ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు- ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ గురించి రైతులకు శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో పీలేరు డివిజన్ ఏ.డి.ఏ వై.వి రమణరావు మాట్లాడుతూ రైతులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను పాటించి వ్యవసాయం చేస్తే దిగుబడి ఖర్చు తగ్గించుకోవచ్చు అని తెలిపారు. దిబ్బ ఎరువు (100 కిలోలు)ం 10 కిలోల వేప పిండి ం 2 కిలోల ట్రైకోడెర్మా విరిడీ పొరలు పొరలుగా చేసి ప్రతిరోజు తేమ ఉండేలా నీడలో నీటిని చెల్లితే పది రోజుల తర్వాత తెల్లటి బూజు పడుతుందని కలియబెట్టి వివిధ పంటలకు వేసుకుంటే వేరుపురుగు నివారించవచ్చని తెలిపారు.సేంద్రియ వ్యవసాయ సిబ్బందితో వేపాకు కషాయం తయారీ విధానాన్ని చూపించి , పిచికారి ఉపయోగాలు రైతులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పీలేరు మండల వ్యవసాయ అధికారిని ఓ రమాదేవి మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రారంభమైందని రైతులు ఈ- పంటలో తమ పంటలను నమోదు చేసుకోవాలని, ఈ-కేవైసీ కూడా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది సుధారాణి, ఏఈఓ నజీర్ రైతులు పాల్గొన్నారు.

మడికయ్యల శివాలయం లో ఘనంగా నాగుల ప్రతిష్ట

విశాలాంధ్ర- మదనపల్లె :పట్టణంలోని శ్రీ యోగ బోగేశ్వర స్వామి ఆలయం (మడికయ్యల శివాలయం) లో నాగులచవితి ని పురస్కరించుకుని గురువారం మంత్రోచ్ఛారణల మధ్య సాంప్రదాయ బద్ధంగా నాగుల ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్పురీ సుధాకర్ నాయుడు కుటుంబ సభ్యులు నాగుల విగ్రహాలను ఆలయానికి వితరణగా అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వరశర్మ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెద్ద ఎత్తున భక్తాదులు హాజరు కావడంతో ఎంతో విశిష్టత కల్గిన నాగుల ప్రతిష్ఠను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాల దాత మార్పురీ సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర ఉన్న మడికయ్యల శివాలయంలో నాగుల విగ్రహాలను ప్రతిష్టించడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఎంతో నమ్మకంతో, భక్తి భావంతో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నాగుల విగ్రహాలను ప్రతిష్టంచడంతో ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, డాక్టర్ మురళీధర్, డాక్టర్ శ్రీదేవి, విజయశ్రీ, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

జీతాల కోసం కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె :జీతాలు చెల్లించాలంటూ గురువారం ఉదయం మదనపల్లె సర్వజన బోధనాస్పత్రిలో పనిచేసే కార్మికులు ఐటియూసి కార్మిక నేత జీ. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. అస్పత్రిలో పని చేస్తున్న 32మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక నేత కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు వచ్చే జీతాలపైనే కుటుంబాలు గడుస్తున్నాయన్నారు. ఆరు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఏమి కొనాలన్నా మండిపోతున్న ధరలతో కార్మిక కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఆస్పత్రి ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఎంఓ ప్రసాద్ రాజుకు వినతి పత్రం ఇచ్చి విధుల్లోకి వెళ్లారు.

మైనర్ ను గాయపరిచిన కేసులో ఏడేళ్లు జైలు శిక్ష

విశాలాంధ్ర-మదనపల్లె :మైనర్ బాలికను గాయపరిచిన కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ చిత్తూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎన్. శాంతి గురువారం తీర్పు చెప్పారు. మదనపల్లె టూటౌన్ సిఐ యువరాజు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, చంద్ర కాలనీకి చెందిన పుల్ల రమేష్ అలియాస్ తిరుపతి (41) ఇదే ప్రాంతానికి చెందిన మూడేళ్ల మైనర్ బాలికను గాయ పరిచిన కేసులో 2017 లో సిఐ హనుమంత్ నాయక్ ముద్దాయిని అరెస్టు చేసి దర్యాప్తు చేశారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ ఫిర్యాది తరపున వాదించారు. పూర్వాపరాలను పరిశీలించిన న్యాయ మూర్తి ముద్దాయి పుల్ల రమేష్ అలియాస్ తిరుపతి పై నేరారోపణ రుజువు కావడంతో ఏడేళ్లు జైలు శిక్ష, రూ. 1000 లు జరిమానా విధించారు.

రైతులు పకృతి వ్యవసాయ పద్ధతులు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రైతులు పంటల సాగులో సేంద్రీయ వ్యవసాయ విధానంలో పకృతి వ్యవసాయ విధానాన్ని అలవర్చు కోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జేడిఏ చంద్రనాయక్ తెలిపారు. గురువారం దేవపట్ల గ్రామం రెడ్డివారిపల్లెలో ఐసిఆర్పి శివరాణి సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులు పకృతి వ్యవసాయ విధానాన్ని పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై రైతులకు సూచనలో సలహాలు ఇచ్చారు . వేరుశనగలలోకాలర్ ర్యాట్, బూజు తెగులు రాకుండా సాఫ్ కార్బన్డిజం, భవిష్టిన్, రెండు గ్రాములు చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. రసాయనక పద్ధతుల ద్వారా పంటసాగులకు స్వస్తి పలికి పకృతి వ్యవసాయ విధానాల ద్వారా పంట సాగులు చేపడితే భూములు సారవంతాన్ని పొందు తాయని తెలియజేశారు. వేరుశనగపై రైతులకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీలత పకృతి వ్యవసాయం ఏవో ఉమాపతి ఏఈవోలు రెడ్డి వెంకటరమణ రేణుక పకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లాలోని 501 గ్రామ పంచాయతీలకు గాను, 439 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు వెంటనే వినియోగం లేక తేవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులు ఆదేశించారు. జిల్లాలోని డివిజనల్ పంచాయతీ అధికారులు, విస్తరణ అధికారుల పనితీరుపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తి వాడుకలోకి తేవాలని ఆదేశించారు. వీటన్నిటికీ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఏవైతే రోడ్డు లేనటువంటి కేంద్రాలకులకు ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రోడ్లు వేయుటకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయవలసినదిగా తెలియజేశారు. అందరూ విస్తరణాధికారి (పి.ఆర్. అండ్ ఆర్.డి.) లు వారి పరిధిలోని చెత్త నుండి సంపద కేంద్రాలను తరచూ సందర్శించి వాటి పనితీరు మెరుగుపరచుటకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, గ్రామ పంచాయతీలకు ఇవ్వబడిన బుష్ కట్టర్స్ పమ్మింగ్ మిషన్స్ ట్రిసైకిల్స్ మొదలగు వాటికి అవసరమైన రిపేర్లు చేయించి, సక్రమంగా పనిచేయు విధంగా చూసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల యందు పని చేస్తున్న క్లాప్ మిత్ర యొక్క పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలను పరిశుభ్రమైన గ్రామ పంచాయతీలలో తీర్చిదిద్దాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పథకంపై సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ,

మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు మొత్తం 78221 ఇళ్ళు కేటాయించబడ్డాయని, వీటిల్లో 82 శాతం గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా వాటిని త్వరగా గ్రౌండింగ్ చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా, మదనపల్లిలో మాత్రమే కొంత మెరుగ్గా 46 శాతం పూర్తయ్యాయని, మిగతా నియోజకవర్గాలలో త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇదివరకే ఈ పథకం కింద రిజిస్టర్ అయిన లబ్ధిదారులు కొత్త పథకంలోకి మారడానికి వీలు లేదన్నారు. జియో ట్యాగ్ చేయబడని 893 ఇళ్లను త్వరగా జియో ట్యాగ్ చేయాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్, రాజంపేట, మదనపల్లి సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డిఓ, వారంలో కనీసం మూడుసార్లు ఇళ్ల నిర్మాణంపై సమీక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియాదేవి, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ పిడి శివయ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సిపిఎం సంతాపం

విశాలాంధ్ర-రాయచోటి : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సిపిఎం అన్నమయ్య జిల్లా కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ "అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు, బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య" ఈ ఉదయం 8.20 గంటలకు మరణించారని తెలియజేశారు. బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

ఓపెన్ స్కూల్స్ ద్వారా నమోదు శాతం పెంచండి : కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోటి టౌన్:పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువును మధ్య లో మానేసిన విద్యార్థులు, కార్మికులు వివిధ సంఘాల సభ్యులు తదితరుల సౌకర్యార్థం ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా కల్పించిన ఓపెన్ స్కూల్స్ లో నమోదు శాతాన్ని పెంచాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సూచించారు.గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్,ఓపెన్ స్కూల్స్ అన్నమయ్య జిల్లా కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజుతో కలిసి ఓపెన్ స్కూల్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నిరక్షరాస్యతను నిర్మూలించాలన్నారు.వివిధ కారణాల చేత బడి మధ్యలో మానేసిన,పదవ తరగతి ఫెయిల్ అయిన 14 సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన మధ్యలో కళాశాల మానేసిన 15 సంవత్సరాల నిండిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్ష రాసుకునేందుకు అవకాశం ఉందన్నారు.కావున ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ తో పాటు ఇతర అధికారులు,విద్యాశాఖ అధికారులు ఓపెన్ స్కూల్స్ ద్వారా బడి మానేసిన వారికి,ఫెయిల్ అయిన వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల గురించి అవగాహన కల్పించి ఓపెన్ స్కూల్స్ లో నమోదు శాతాన్ని పెంచడమే కాకుండా అన్నమయ్య జిల్లాను నిరక్షరాస్యత రహిత జిల్లాగా తయారు చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్రాభివృద్ధి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల సమగ్ర అభివృద్ధి సాధ్యమని జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను గురువారం ఆయన పరిశీలించారు.సంబేపల్లి ఉన్నత పాఠశాల చైర్మన్ రెడ్డిరాణిని వైస్ చైర్మన్ పఠాన్ బాబ్జిని మోడల్ స్కూల్ చైర్మన్ రెడ్డి మోహన్, వైస్ చైర్మన్ లక్ష్మీదేవి సంబేపల్లి ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా పవన్ కుమార్ రాజును, పెద్ద జంగంపల్లి ఉన్నత పాఠశాల చైర్మన్ వీరేంద్ర ,వైస్ చైర్మన్ స్వాతి ,ప్రాథమిక పాఠశాల చైర్మన్గా దేవేంద్ర ,వైస్ చైర్మన్ గా మౌనిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవాలు జరిగాయి. అనంతరం పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి ..గౌని వారి విజయ్ కుమార్ గౌడ్

విశాలాంధ్ర -రామసముద్రం : విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని రామ సము ద్రం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు గురువారం జరిగిన ప్రభుత్వ పాఠశాలల్లో యాజమాన్య కమిటీ ఎన్నికల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లుగా చదువుకున్న వారిని విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు ఏకగ్రీవానికి సహకరించి పాఠశాల అభ్యున్నతికి కృషి చేసేందుకు సంకల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు నూతనంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లకు అభినం దనలు తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యకు ప్రార్ధనతని స్తోందని చెప్పారు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఎంత కృషి చేస్తున్నారని కొనియాడారు యాజమాన్య కమిటీ ప్రతి ఒక్కరూ పాఠశాలల్లో విద్యార్థుల నైపుణ్యం కోసం ఉపాధ్యాయుల కు అన్ని విధాలా సహకరించాలని కోరారు కార్యక్రమంలో అరికెల జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల యాజ మాన్య కమిటీ చైర్మన్ భువనేశ్వర్ రెడ్డి అహ్మద్ భాషా కూరగాయల రమణ రామిరెడ్డి బాబు రెడ్డప్ప రెడ్డప్పరెడ్డి మోహన్ మని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్స్ క్లబ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్టూడెంట్స్ క్లబ్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్లేస్మెంట్ ప్రాంగణంలో అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన పోడియం, మానిటర్ స్క్రీన్ పై కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ స్టూడెంట్ క్లబ్ కోఆర్డినేటర్ కరుణాకర్, స్టూడెంట్స్ క్లబ్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు వివిధ సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ప్రవేశం విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాలలో డాన్స్, మ్యూజిక్, ఎంటర్ప్రెన్యూర్షిప్ కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై స్టూడెంట్స్ క్లబ్స్ ప్రారంభిస్తున్నామని వివరించారు. ఈ స్టూడెంట్స్ క్లబ్ ప్రవేశం వలన వివిధ కళాశాలల విద్యార్థుల పరిచయం, వివిధ రంగాల వ్యక్తులతో స్నేహం, మానసిక ఒత్తిడి నుండి స్వాంతన, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవడం వంటి వివిధ అంశాలలో స్టూడెంట్స్ క్లబ్ పాత్ర ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు స్టూడెంట్స్ క్లబ్ సభ్యుడుగా చేరడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి...రయ్..రయ్ !

జాతీయ రహదారులకు భారీగా నిధులు- ఎమ్మెల్యే ఆది చొరవతో రూ.725.96కోట్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కేంద్ర, రవాణా, రహదారు ల మంత్రిత్వ శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాంత రహదారుల నిర్మాణాలకు అవస రమైన కేటాయింపుల వివరాలను వెల్లడించింది. గత ఆర్థిక సంవ త్సరంలో ఖర్చు చేసిన మొత్తం కన్నా ప్రస్తుతం రెట్టింపు కేటా యింపులు జరిగినట్లు గణాంకా లు స్పష్టం చేస్తున్నాయి. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన ముద్దనూరు నుంచి తాడిపత్రి వరకు 51.11 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి ఏర్పాటు పనులకు రూ.300.40కోట్లు, అలాగే ముద్దనూరు నుండి బి.కొత్తపల్లె 56.500 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డు పనుల కు రూ.220.13కోట్లు, చాగల మర్రి నుండి ఎర్రగుంట్ల పురపాలిక మీదుగా వేంపల్లె వరకు నిర్మిస్తున్న 78.95 కి.మీ. మేర రెండు నుంచి నాలుగు వరుసలుగా విస్తరి స్తున్న జాతీయ రహదారి పనులకు రూ.205.43కోట్ల మేర కేటా యింపులు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారా యణరెడ్డి రహదారుల విస్తర ణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని భావించి ఆ మేరకు కేంద్ర పెద్దలతో చర్చించడంతో అధిక మొత్తంలో నిధుల కేటాయింపు జరిగి నట్లు తెలుస్తోంది. ఆయా రహదారుల విస్తరణ పనులు పూ ర్తి కావడం ద్వారా మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడనుంది.

వయనాడ్ బాధితులను ఆదుకోండి

విశాలాంధ్ర-కడప రూరల్ : కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియ లు విరిగిపడి న దుర్ఘటనలో 400 మందికి పైగా మృత్యువాతపడ్డారని, వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారని, కొంతమంది జాడ కానరావడం లేదని బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చ లేనిదని రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్ష, కార్య దర్శులు కేసీబాదుల్లా, ఎస్ మహబూబ్ బాషలు అన్నారు. కేరళ వరద బాధితులకు అండగా నిలిచేందుకు గురు వారం స్థానిక రైల్వే స్టేషన్ లోని షాపుల వద్దకు హమాలీ కార్మికులతో నిధుల సమీక రణ చేపట్టారు. ప్రజల నుంచి రూ.3810 వరకు వసూలైంది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందిం చాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలంతా బాధితుల కు ఉదారంగా విరాళాలిచ్చి సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాలయ్య, చిన్న ఓబులేసు, నాగేంద్ర, మల్లీ, దస్తగిరిలు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలని వినతి

మంత్రులతో ఆది, భూపేష్ భేటీ

విశాలాంధ్ర - యర్రగుంట్ల : సచివాల యం లోని మంత్రుల ఛాంబరులో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్థన్‌రెడ్డి, డాక్టర్ నిమ్మల రామానాయుడును జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు రోడ్లు, భవనాల శాఖ మంత్రి జనార్దన్‌రెడ్డితో పలు అంశాలపై చర్చించారు. అలాగే నీటిపారుదల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుతో భేటీ అయి రాయలసీమ రైతాంగానికి నీటి విడుదలకై సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, సీనియర్ నాయకులు ఓబులేసుతో కలిసి వినతిపత్రం సమర్పించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి నీటి విడుదలకు తక్షణం చర్యలు తీసుకుంటానని మంత్రి వారికి హామీ ఇచ్చినట్లు ఆయా వర్గాల ద్వారా తెలిసింది.

ఉర్దూ హైస్కూల్ చైర్మెన్‌గా లాల్ బాష

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: మోడంపల్లె మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ చైర్మెన్‌గా ఎస్.ఎం లాల్ బాషను ఎన్నుకున్నారు. గురు వారం మోడంపల్లె ఉర్దూ హైస్కూల్ కమిటీని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదం డ్రుల సమక్షంలో విద్యాకమిటీ ఎన్నిక జరిగింది. ఉర్దూ హైస్కూల్ చైర్మెన్‌గా ఎస్.ఎం లాల్ బాష, వైస్ చైర్మెన్‌గా ఎస్.రహీ మున్నీసాను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా షేక్ ఇస్మాయిల్, సయ్యద్ పర్వీన్, ఎస్.ఖతీజా, వీఎస్ జహీర, ఎస్.రసూల్, ఎస్. షబానా బేగం, యూ. శ్రావణీ, టి.విజయ కుమార్, ఎన్.శ్యామలాదేవి, ఎస్. మౌలాని, ఎస్.మాబు చాన్, ఎస్ఎం షకీరా బాను, ఎస్. అబ్దుల్ మాలికలను ఎన్నుకున్నారు. ఈ సంధ ర్భంగా చైర్మెన్‌గా ఎన్నికైన లాల్ బాష మాట్లాడు తూ పాఠశాల కమిటీ చైర్మెన్‌గా నన్ను ఎన్నుకు న్నందుకు కృషి చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్‌కి, మిత్రుడు ఖలీల్‌కి కృతజ్ఞత లు తెలియజేస్తూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించేందు కు కమిటీ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా బండి రెడ్డెప్ప గారి వెంకట మహేష్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో మైదుకూరు మున్సిపాలిటీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బండి రెడ్డెప్ప గారి వెంకట మహేశ్ రాయల్ వైస్ చైర్మన్ గా మాబుచాన్ ను ఎన్నుకోవడం జరిగింది.మ.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేనాటి వెంకట సుబ్బయ్య, కోన సుబ్బారావు, కొండపేట షరీఫ్, మారుతి,పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ, రమణయ్య, తెలుగుయువత పట్టణ అధ్యక్షులు ముడియం ప్రసాద్, పోతురాజు రాము మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన బిటెక్ రవి సోదరులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెం దుల పట్టణంలోని డీఎస్పీ కార్యాల యంలో గురువారం డీఎస్పీ మురళి నాయిక్‌ను పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి సోదరులు మారెడ్డి భరత్‌రెడ్డి, వేంపల్లి మండల టీడీపీ పరిశీలకుడు టీడీపీ సీనియర్ నేత అజ్జుగట్టు రఘునాథరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంత రం ఆయన్ను వారు శాలువాతో సన్మా నించి శుభాకాంక్షలు తెలియజశారు.

పచ్చదనం పెంపొందిస్తాం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో ఈ మండలానికి సంబంధించినటువంటి పలుగురాళ్లపల్లె గ్రా గామానికి సంబంధించి కొండలు తిప్పలను పచ్చదనం పెంచడం కొరకు మరియు గ్రామ అభివృద్ధి కొరకు మండల స్థాయి నిషేధాజ్ఞల పుస్తకంలో నమోదు చేయడానికి మండల తాహశీల్దార్ దామోదర్ రెడ్డికి డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్ వారికి వినతి పత్రం అందజేశారు జరిగినది. ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి మండల ప్రెసిడెంట్ ఎర్రంపల్లి రవి మరియు కమిటీ సభ్యులు తాహశీల్దార్ కార్యాల యంలోవెళ్లడం జరిగినది. పలుగురాళ్ల పల్లె గ్రా ఈ భూమిని చాలా కాలం నుండి గ్రామస్తులు జీవాలుమేపడం కోసం మరియు ఉపాధి హామీ పని చేయడం కోసం వాడుకోవడం జరిగినది. అంతే కాక మొక్కలు నాటి పచ్చదనం పెంచ డం వలన మానవ మనుగడకు ఆరోగ్యంగా ఉంటారని భావించి గ్రామ స్తులందరూ కలిసి ఒక తీర్మానానికి వచ్చినట్లు తెలిపారు.

వైభవంగా అమ్మోరి గ్రామోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపల్ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో గురువారం అమ్మోరి గ్రామోత్సవం ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలో అంకాలమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు వెల్లాల సీతారామ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా రు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఉద యం కలశారాదనతో పూజా కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. షోడ చోవర పూజ ,అనంతరం మహా స్నపనం,దుర్గా సూక్త హోమం నిర్వహించారు. అనంతరం అంకాలమ్మతల్లిను ప్రత్యేకంగా అలంక రించారు. .గ్రామోత్సవం లో మంగళ వాయిద్యాలతో చెక్క భజనలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహిం చారు. సాయంత్రం ఆది త్యాధి నవగ్రహ హోమం,జయాధి హోమ ము, మూల మంత్ర హోమ ము,వాస్తు హోమం, దాన్యదివాసం, శయాది వాసం, పుష్పదివాసం, మంత్ర పుష్పం ,నీరాజనం పూజ కార్యక్రమాలు వేద పండితులు నిర్వహిం చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తు న భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు బండలాగుడు పోటీలు: పెద్ద రంగాపురం గ్రామంలో అంకాలమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా మూడవ రోజు శు క్రవారం ఉదయం 10 గంటల నుంచి బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మొదటి బహుమతి 60 వేలు, ద్వితీయ బహుమతి 40 వేలు, తృతీయ బహుమతి 30 వేలు, నాలుగో బహుమతి 20 వేలు, ఐదవ బహుమతి 15 వేలు , ఆరవ బహుమతి 10 వేలు , ఏడవ బహు మతి 8 వేలు, ఎనిమిదవ బహుమతి 6వేలు, తొమ్మిదవ బహుమతి 5 వేల ఐదు వందలు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క కాడికి 5 వేల రూపాయలు కన్సిలేషన్ బహుమతిని అందించ నున్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామపెద్దలు కోరారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444